జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 29-6-2025
పేజీలు : 6

# విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నిర్ణీత గడువు లోగా రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి

మంథని మండలం రామయ్యపల్లి గ్రామంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మిగతా 2లో...





# రైతుల ఖాతాల్లో రూ.206.64 కోట్లు




కరీంనగర్ : వానాకాలం సాగుకు రైతు భరోసా సాయం సకాలంలో అందడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం ఈ నెల 24న సచివాలయంలో రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా రైతులు ఆ కార్యక్రమాన్ని వీక్షించారు. దీంతో ఈ కార్యక్రమం ఈ విడతకు పూర్తయినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. జిల్లాలో 1,90,195 మంది రైతులకు 206.64 కోట్ల రూపాయలు అందాయి. జిల్లాలో 1,90,606 మంది రైతుల ఖాతాల్లో 207,12,04,857 రూపాయలు జమ చేశారు. 411 మంది రైతులకు వారి వారి బ్యాంకు ఖాతాలు, ఇతర సమస్యల కారణంగా జమ చేసిన డబ్బు వారి ఖాతాల్లో చేరలేదు. దీంతో 47,78,114 రూపాయలు ఆ రైతులకు అందలేదు. ఈ సీజన్‌లో 2,10,904 మంది రైతులకు 211,90,69,841 రూపాయలు రైతు భరోసా సాయంగా అందించాల్సి ఉందని గుర్తించారు. కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు వారి పట్టాదారు పుస్తకాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర సమాచారం వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు. ఆయా రైతులు అందించిన సమాచారం మేరకు 1,97,524 మంది రైతుల ఖాతాలను మండల వ్యవసాయ అధికారులు పరిశీలించి వారి వివరాలను ప్రభుత్వానికి నివేదించారు.

# మెగాసిటీగా మంత్రపురి

- పలు ప్రాజెక్టులకు భూమి పూజ
- పారిశ్రామిక వాడతో ఉపాధి కల్పన
- అభివృద్ధి పనులకు ప్రజల ౧

సహకారం కోరిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి, జూన్ 28 (ప్రతినిధి) :**
మంథని నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని శనివారం మళ్లీ నిరూపితమైంది.

మిగతా 3లో...

# కాలేశ్వరం అవినీతిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బయట పెడతా

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇకపై మంత్రి చేతుల మీదుగా...

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని త్వరగా పున ప్రారంభించాలి...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

మిగతా 5లో...

**కోరుట్ల జూన్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కాలేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బయట పెడతానని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని జిఎస్ గార్డెన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ కు టీడబ్ల్యూజేఎఫ్ నేతల వినతి**

కరీంనగర్ బ్యూరో, జూన్ 28, (ప్రజాజ్యోతి) :జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం బాపురావు మాట్లాడారు. జిల్లాలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారన్నారని తెలిపారు. అద్దే ఇండ్లలో ఉంటూ దుర్భర జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులు చాలామంది ఉన్నారని, జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా కేంద్రం తో పాటు హుజురాబాద్ లో జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వెంటనే వారికి నిర్మాణ అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు,జిల్లా అధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్, జిల్లా నాయకులు ఆర్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు

**నూతన రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన**

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**సుల్తానాబాద్ జూన్ 28 (ప్రజా జ్యోతి):**

సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని ఎస్వీఆర్ గార్డెన్స్ లో సుల్తానాబాద్ మండలం %ఒ% పట్టణనికి సంబంధించిన నూతన రేషన్ కార్డ్స్ 605 మంది లబ్ధిదారులకు 33 మంది లబ్ధిదారులకు ? 33,03,828 /- రూపాయల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 105 మంది లబ్ధిదారులకు ? 41,37,000/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ...పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు . కొత్త రేషన్ కార్డులకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ ఘనియంగా జమ చేయడం మనకు గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీఓ దివ్యదర్శన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, సింగల్ విండో చెర్మన్, శ్రీగిరి శ్రీనివాస్, సాయిరీ. మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, మండల రమేష్ మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నిర్ణీత గడువు లోగా రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి**

**మంథని మండలం రామయ్యపల్లి గ్రామంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ -28:**
విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం రామయ్యపల్లి గ్రామంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మంటరీ రూమ్, కిచెన్, జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించారు.రెసిడెన్షియల్ పాఠశాలలోని రైస్ స్టాక్, కూరగాయలను తనిఖీ చేసిన కలెక్టర్ నీట్ గా మేయింటేన్ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంటారాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంటుంది, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత వ్యాయామం చేయాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాలలకు రెగ్యులర్ గా ఉపాధ్యాయులు విధులకు హాజరు కావాలి**

**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి), జూన్-28:-**
ప్రస్తుత విద్యా సంవత్సరంలో 90% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,విద్యా సంవత్సరం ప్రారంభం లోనే లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం పాఠశాలలో 10 శాతం కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఒకే రోజు సెలవు తీసుకోకుండా చూడాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు చేశామని, ఎక్కడైనా ఇంకా అవసరం ఉంటే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. వచ్చేది వర్షాకాలం కావున మధ్యాహ్న భోజనం నాణ్యత లో పరిశుభ్రంగా ఉండేలా, వండే వంటలు క్వాలిటీ గా ఉండాలని, పాఠశాలలో పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. విద్యార్థుల నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు చదువుతున్నారు కానీ అది అర్థం చేసుకోలేక పోతున్నారని,దీనిని అధిగమించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చోరువ చూపి పని చేయాలని అన్నారు.ప్రతి 2 నెలలకు కాంప్లెక్స్ పరిధిలో రివ్యూ సమావేశాలు నిర్వహించాలని, వీటిని పకడ్బందిగా నిర్వహించాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపు పై సమావేశాలు పెట్టుకోవాలని అన్నారు. 90 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా మనం పని చేయాలని, దీనికి అనుగుణంగా అవసరమైన ప్రణాళికలను పాఠశాల పరిధిలో సిద్దం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పీఎం షేక్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగాసిటీగా మంత్రపురి

- పలు ప్రాజెక్టులకు భూమి పూజ
- పారిశ్రామిక వాడతో ఉపాధి కల్పన
- అభివృద్ధి పనులకు ప్రజల సహకారం కోరిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి, జూన్ 28 (ప్రతినిధి) :** మంథని నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని శనివారం మళ్లీ నిరూపితమైంది. పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఆయన, మంథని మారుమూల ప్రాంతంగా కాకుండా పారిశ్రామిక, వైద్య, రవాణా పరంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా మారాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం సహకారంతో మంథని అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నామని అన్నారు. గోదావరి నదిపై రూ.125 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, పట్టణ పరిధిలో రూ.162 కోట్ల వ్యయంతో 9.4 కిలోమీటర్ల 4 లైన్ రింగ్ రోడ్డుకు, రూ.22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి శనివారం భూమి పూజ చేశారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. బ్రిడ్జి, రింగ్ రోడ్ నిర్మాణంతో మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర మధ్య రవాణా వేగవంతమవుతుందని, వాణిజ్య చురుకుదనం పెరిగే అవకాశముందని చెప్పారు. వైద్య సేవల విస్తరణకు నూతన ఆసుపత్రి అవసరమని గుర్తించి నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. న్యాయవాదుల వినతిపై పట్టణంలో జ్యుడీషియల్ క్వార్టర్స్ ఏర్పాటు అంశంపై కలెక్టర్‌ను దిశానిర్దేశం చేసినట్లు వెల్లడించారు. మంథనిలో పారిశ్రామిక వాడ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తగిన భూసేకరణ చేసి పరిశ్రమలు ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అభివృద్ధికి ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరమని, పనులకు ఆటంకాలు కలిగించకుండా సహకరించాలని ప్రజలను మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆర్‌డీఓ సురేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం సభ్యురాలికి

**బీమా చెక్కు అందజేత**

**చొప్పదండి ,జూన్ 28 ( ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలలో ఉన్న సభ్యులకు ప్రతిష్టాత్మకంగా కల్పించిన ప్రమాద భీమా పథకంలో భాగంగా మండలంలోని దేశాయిపేట గ్రామానికి చెందిన కట్టెకోల సౌమ్య కరెంట్ షాకుతో మృతి చెందగా వారి తల్లి



భాగ్యలక్ష్మి కి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పది లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్వయం సహాయక గ్రూపు మహిళలకు ప్రమాద భీమా పరిహారాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మహిళల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టుతున్నామని ఒక్క రూపాయి తీసుకోకుండా పూర్తిగా లోన్ భీమా,ప్రమాద భీమా స్కీమ్ ను స్త్రీనిది సెర్ప్ ద్వారా అందించుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిది రీజినల్ మేనేజర్ మదార్, ఏపీఎం నర్సద, ఏ ఎం సాయి చరణ్, సి సి లు చంద్రనారాయన, శ్రీనివాస్,పర్శరములు, లక్ష్మణ్, వి ఓ ఏ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత మాజీ ప్రధాని పీవీది

- ఆర్థిక సంస్కరణల పితామహుడు పివి

-నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి పొన్నంకు రుణపడి ఉంటాం

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ వంగర మల్లేశం వెల్లడి.

**చిగురుమామిడి జూన్ 28(ప్రజా జ్యోతి):** భారతదేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పీవీ నరసింహారావు దని,బహుభాషా కోవిదుడు,రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు,పీవీ నరసింహారావు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీసర్పంచ్ వంగర మల్లేశం తెలిపారు.మాజీ ప్రధాని పీవీ 104వ జయంతి సందర్భంగా వంగర మల్లేశం మీడియాతో మాట్లాడారు. పీవీ విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ,అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందన్నారు.భారతదేశానికి పీవీ చేసిన సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు.హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా చేయాలన్న లక్ష్యంతో నిరంతరం పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు మల్లేశం ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నడూ కానీ విని ఎరగని విధంగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నలుగురు మంత్రులతో రాకతో అభివృద్ధి పండుగ జరిగిందన్నారు. అతి తక్కువ కాలంలోనే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల



ఆదరాభిమానాలను చురగొందుతున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని చెప్పారు.

# టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరామర్శ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి): జూన్ 28:** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం లోని రాఘవపూర్ గ్రామానికి చెందిన టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా ఇంచార్జీ, పెద్దపల్లి ఎల్ట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సిలుముల సంజీవ్ తల్లి ఇటీవల మరణించగా శనివారం రోజున టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యం నింపి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు టి జి పి ఏ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా నాయకులు గుండేటి శ్రీనివాస్, కాల్వ కుమార్, పేరెంట్ ఆవుల రమేశ్ లు పాల్గొన్నారు.

# ఆర్థిక చేయూత

**కోనరావుపేట: జూన్.28(ప్రజా జ్యోతి)** మండలంలోని నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన గౌరు రమేష్ బ్రతుకుతెరువు నిమిత్తం మస్కట్ వెళుతున్న క్రమంలో బ్రెయిన్ లో రక్త స్రావం జరగాక పక్షవాతనికి గురవడంతో చికిత్స కొరకు ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా ఈరోజు గ్రామానికి చెందిన మానుక సత్యం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆర్థిక సహాయం అందజేసిన మానుక సత్య%శీ% ను గ్రామస్తులు అభినందించారు అతని వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగండ్ల భూమేష్ ఉన్నారు



# రాష్ట్ర మంత్రి కి గురుకులల సమస్యలపై వినతి పత్రం



**మెట్‌పల్లి ప్రతినిధి, జూన్ 28, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రం ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అద్దూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి కోరుట్ల పట్టణానికి విచ్చేసిన మంత్రివర్యులకు గురుకులాల రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరు మంతుల సురేందర్, జగిత్యాల జిల్లా పేరెంట్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది దాంతోపాటు రాష్ట్రంలోని గురుకులాలలో ఉన్న సమస్యలు తెలియజేస్తూ హైదరాబాద్ గౌలిదొడ్డిలో బైపీసీ క్లాస్ ను తొలగించినారు దానిని అక్కడనే కొనసాగించాలని, బాచుపల్లి కోడింగ్ స్కూల్లో పదవ తరగతి క్లాస్ ను తొలగించినారు దానిని కూడా అక్కడే కొనసాగించాలని , మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ ఏదులాబాద్ లో ఫిలిం థియేటర్ ఆర్ట్స్ కూడా తొలగించారు దానిని కూడా ఏర్పాటు చేయాలని, థియేటర్ సార్ ను కూడా ఏర్పాటు చేయాలని తెలుపుతూ, ఫైన్ ఆర్ట్స్ స్కూల్లో వారం రోజుల నుండి పిల్లలకు తాగునీరు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు అని తెలియజేయడం జరిగింది వెంటనే మంచి నీరు ఏర్పాటు చేయాలని మంత్రి కి తెలియజేయడం జరిగింది, రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో ఎక్కడెక్కడ వాటర్ సమస్య ఉందో అక్కడ మిషన్ భగీరథ వాటర్ ఏర్పాటు చేయాలి లేనివాడలో ఆరో వాటర్ ఏర్పాటు చేయాలి, రాష్ట్రంలో గురుకుల పాఠశాల కోసం స్థలం కేటాయించిన వాటిలో వెంటనే పర్మినెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జగిత్యాల జిల్లా పేరెంట్ కమిటీ సభ్యులు మోర్తటి శ్రీనివాస్, సాయికుమార్ వినతిపత్రం సమర్పించడం జరిగింది.

# గల్ఫ్ అమరుడి కుటుంబానికి అండగా ప్రభుత్వ విప్

**-వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట:జూన్.28(ప్రజా జ్యోతి):** దోహ ఖతర్ లో మరణించిన కోనరావుపేట మండలం శివంగాలపల్లె గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు రాములు ఖతార్ లో పనిచేస్తుండ గా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణించాగ రాములుకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు రాములు భార్య కూలి పని చేసుకుంటూ పిల్లల్ని ఒక కూతుర్ని డిగ్రీ వరకు మరొక కూతుర్ని సెకండ్ ఇయర్ వరకు ఎలాగోలాగా కష్టపడి చదివించింది ప్రస్తుతం చదివించే స్తోమత లేక ఇబ్బంది పడుతూ పిల్లల్ని ఎలాగైనా చదివించాలని తెలంగాణ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నారై అడ్వైజర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగావారిని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వద్దకు తీసుకెళ్లి సమస్యను వివరించగ వెంటనే స్పందించిన ఆది శ్రీనివాస్ బీసీ హాస్టల్ యాజమాన్యం తో మాట్లాడి సీటు ఇప్పించడం జరిగింది అదేవిధంగా వారి కుటుంబానికి ఏదైనా ఉపాధి మార్గాన్ని చూపుతామని అన్నారు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కొరకు సంరక్షణ కొరకు తెలంగాణ



ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని గల్ఫ్ లో మృతి చెందిన కార్మిక కుటుంబాల కష్టసుఖాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

# చొప్పదండిలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

**చొప్పదండి, జూన్ 28(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను ప్రభుత్వం విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని, శనక్కుంట 42 ఎకరాల ప్రభుత్వ భూమిలో మినీ స్టేడియం నిర్మించాలని మండల బిజెపి అధ్యక్షుడు మొగిలి మహేష్, పట్టణ బిజెపి అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు ఉపశమనం పొందడానికి పార్కు కూడా అక్కడే ఏర్పాటు చేయాలనీ కోరారు. దానికి తగిన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం ఉన్న జెడ్ పి హెచ్ ఎస్ గ్రౌండ్ సరిపోవటం లేదని, ప్రజలు ఉపశమనం పొందడానికి ఒక్క పార్కు కూడా లేదని అన్నారు. ఆల్ ఇన్ వన్ అన్నట్టుగా అన్నిటికీ జెడ్పిహెచ్ఎస్ గ్రౌండ్ నే ఉపయోగిస్తున్నారని చెప్పారు. కబ్జా కోరల్లో చిక్కుకున్న చెరువు, కుంటల శికం ప్రభుత్వ భూములను





పరిరక్షించాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నామన్నారు. ప్రభుత్వ శిఖం భూములపై సర్వే చేసి హద్దులు గుర్తించి ప్రజా అవసరాల కు పోను మిగిలిన భూమిని అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.

# శిథిల క్వార్టర్లు... శూన్య నాయకత్వం

**- కానరాని రెసిడెన్షియల్ కమిటీ**

**రామగిరి, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకు ఆర్జీ-3 ఏరియా సెంటినరీ కాలనీలోని క్వార్టర్ల నిర్మాణ లోపాలను మరోసారి బయటపెట్టాయి. టీ-2 169 నంబర్ గల క్వార్టర్‌కి చెందిన సన్‌రూఫ్ పాక్షికంగా కూలిపోవడం స్థానికులకు ప్రాణభయాన్ని మిగిల్చింది. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పింది. అయితే ఇది నానాటికీ క్షీణిస్తున్న క్వార్టర్ల దుస్థితికి తార్కాణం. కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా తమ నివాస గృహాలు పాడైపోతున్నాయని, వర్షాకాలంలో నీటి లీక్స్, పైకప్పులు పగలటం వంటి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వస్తోంది. అంతేకాకుండా, ఈ ప్రాంతంలో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రాతినిధ్య, గుర్తింపు కార్మిక సంఘాలు కూడా యాజమాన్యంతో అనవసర సఖ్యత చూపుతూ, ప్రతి నెలా నిర్వహించే రెసిడెన్షియల్ కమిటీ సమావేశాలను ఒక నిర్వీర్య కార్యక్రమంగా మార్చేశాయి. సమస్యలపై స్పందించాల్సిన నేతలు మౌనాన్ని అస్త్రంగా మార్చుకోవడం ఫలితంగా కార్మికుల నివాసాలు ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. ప్రతి నెల నిర్వహించాల్సిన రెసిడెన్షియల్ కమిటీ సమావేశాలు, కాలినడకన కార్మిక నివాసాల పరిశీలన అనే అంశం పూర్తిగా మరిచిపోయారని పలువురు కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణిలో కార్మిక సంక్షేమంపై కొనసాగుతున్న వ్యవస్థాత్మక నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యంగా శుక్రవారం జరిగిన ఈ ఘటన తేటతెల్లం చేస్తుంది.





శ్రమించే కార్మికులు ఆరామంగా జీవించేందుకు ఇచ్చిన హామీలను యాజమాన్యం నెరవేర్చకుండా, రెసిడెన్షియల్ కమిటీలు చూపాల్సిన చొరవ, కార్మిక సంఘాలు చూపాల్సిన ఆవశ్యకత ఇవన్నీ ఇప్పుడు కనిపించడంలేదు. పైకప్పులు కూలిన తర్వాత స్పందించడం కాక, కూలకముందే జాగ్రత్త పడటమనేదే బాధ్యత. ఇప్పుడు అయినా సంబంధిత అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య, సంఘాలు దృష్టి సారించి ఈ సమస్యలను ప్రాధాన్యతతో తీసుకుని వెంటనే పరిష్కారానికి చర్యలు ప్రారంభించాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు .

# మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలి

**-డీఆర్డీఓ శేషాద్రి**





**కోనరావుపేట:జూన్.28(ప్రజా జ్యోతి):** వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వి సిద్ధంగా ఉంచాలని డీఆర్డీఓ శేషాద్రి ఆదేశించారు. శనివారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో నర్సరీని సందర్శించారు.అనంతరం మామిడిపల్లి గ్రామంలో మొక్కలు నాటేందుకు తవ్విన గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్ని గ్రామాల్లో మొక్కలు నాటేందుకు పది రోజుల్లోగా గుంతలను తవ్వడం పూర్తి చేయాలని అన్నారు. వర్షాలు పడ్డ తర్వాత మొక్కలను నాటాలని సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ రాజీవ్ గణేష్, పంచాయతీ సెక్రెటరీ సతీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం

**కోనరావుపేట:జూన్.28(ప్రజా జ్యోతి):** ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యమైన సంఘటన కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఊరడి లావణ్య (35) తన భర్త ఊరడి మహేష్ తో గొడవ పడి ఈనెల 26న తన ఇద్దరు కుమారులు రాము,లక్ష్మణ్ లను తీసుకొని ఇంటినుండి వెళ్ళింది.బంధువుల ఇంటిలో ఎంత వెతికిన ఆచూకీ లభించలేదని లావణ్య భర్త మహేష్ శనివారం కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరికైనా వీరి వివరాలు తెలిసినచో కోనరావుపేట పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



# నూతన ఎస్ఐకి కాంగ్రెస్ నేతల సన్మానం



**రామగిరి, జూన్ 28 (ప్రతినిధి) :** రామగిరి మండలానికి నూతనంగా నియమితులైన సబ్ ఇన్స్పెక్టర్ తాడవేన శ్రీనివాస్‌ను ఆదివారం పేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. సన్మాన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, ముత్తారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎలువాక కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీనివాస రెడ్డి, చెవుల వినోద్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్, %ాజ% కాలనీ యూత్ అధ్యక్షుడు కన్నూరి శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు ఇల్లందుల సంజీవ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమిషనర్

**సుల్తానాబాద్, జూన్ 28( ప్రజా జ్యోతి):**



మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ తిప్పరాజు రమేష్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు గారిని కలిసారు. శనివారం శివ పల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సుల్తానాబాద్ నూతన కమిషనర్ రమేష్ ఎమ్మెల్యే కు పుష్ప గుచ్చాలు అందించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని పలు విషయాలపై ఎమ్మెల్యే కమిషనర్ తో చర్చించారు.

## జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబిసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 27:** జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసి నిరుద్యోగ యువతీ యువకుల కు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం 4 రోజుల పాటు హైదరాబాద్ లో అందించడం జరుగుతుందని అన్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయం, టిఏ, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వయసు లోపు ఉండాలని , ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని , ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమం అందుతుందని, వీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు ఉండాలని అన్నారు. ఆసక్తి అర్హత కల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 12 లోపు **tgobmms.cgg.gov.in** వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం విద్యార్హత సర్టిఫికెట్లతో దరఖాస్తు జత చేసి పెద్దపల్లి కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 14 లోపు సమర్పించాలని . నిరుద్యోగ ఎంబీసీ యువతీ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్సీ ఎస్టీ శాఖ మాత్యులు లక్ష్మణ్ సన్మానం

**మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 28, ప్రజా జ్యోతి:**



కోరుట్ల నియోజకవర్గానికి మొట్టమొదట సారిగా మంత్రి హోదాలో వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని టిపిసిసి నాయకులు మాజీ సర్పంచ్ కామి రెడ్డి లింగారెడ్డి కోరుట్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘనంగా సన్మా నించినారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో గంగోని బాలయ్య, ఎర్ర పూర్ లావుడియా, మధు నారాయణ రెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఇంద్రసేన యూత్ సభ్యుడు

**మెట్ పల్లి ప్రతి నిధి, జూన్ 28, ప్రజా జ్యోతి:** పట్టణంలోని ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఒ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, ఇంద్రసేన యూత్ అధ్యక్షుడు సోమిడి రఘుని సంప్రదించగా ఇంద్రసేన యూత్ సభ్యుడు, సామాజిక సేవకుడు అరిసె రాజ మురళి కి సమాచారం తెలుపగా మురళి వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అరిసె రాజ మురళి తను ఇంతవరకు రక్తం ఇవ్వలేదని, ఎవరికైనా అవసరం అయితే చెప్పమని 2 రోజుల క్రితం ఫోన్ చేసి చెప్పాడు. ఈరోజు ఫోన్ చేసిన వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన అరిసె రాజ మురళి గారిని బ్లడ్ బ్యాంక్



సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, ఇంద్రసేన యూత్ అధ్యక్షుడు సోమిడి రఘు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# కాళేశ్వరం అవినీతిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బయట పెడతా

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇకపై మంత్రి చేతుల మీదుగా...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని త్వరగా పున ప్రారంభించాలి...**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**





**కోరుట్ల జూన్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బయట పెడతానని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని జివిస్ గార్డెన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ 09 రోజుల్లోనే 02 లక్షల 48 వేల 550 మంది రైతులకు రైతు భరోసా కింద 243 కోట్ల 33 లక్షల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మాట్లాడం విడ్డూరంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వివదిలోనే 49 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై అసెంబ్లీలో చర్చకు రమ్మంటే కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. నిజంగా మీరు తప్పు చేయకుంటే చర్చకు రావాలి కదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ కు సంబంధించిన నిధులను కూడా కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించడం జరిగిందని, దానిపై తాను మంత్రి అయ్యాక ఇటీవల హైదరాబాదులో ఆయా శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించడం జరిగిందని అన్నారు. దానిలో జరిగిన అవినీతిని త్వరలోనే జరగబోయే అసెంబ్లీలో బయటపెడతానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. తాను కూడా ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి నేడు ఈ స్థాయిలో ఉన్నానని కేవలం అది కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి శనివారం, ఆదివారం జిల్లాలో అందుబాటులో ఉండి ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా నేరుగా తన వద్దకు రావాలని సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు కూడా మీ ద్వారానే పంపిణీ జరిగే విధంగా అధికారులను ఆదేశించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూడూరు ఖాదీ బోర్డు భూములను టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు నాయకులకు అమ్మడం జరిగిందని దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రత్యేక నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసి దాని ద్వారా ఎంక్వయిరీ జరుగుతుందని త్వరలోనే దోషులకు శిక్ష పడడం ఖాయమన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని,.నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని మెజార్టీ స్థానాలు సంపాదించుకుంటే అంత నిధులు నియోజకవర్గానికి వస్తాయని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సబ్ ప్లాన్ నిధులు అధిక మొత్తంలో మంజూరు చేయాలని కోరారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని త్వరగా పున ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ పున నిర్మాణం కోసం తాను నల్ల బ్యాడ్జిని ధరించడం జరిగిందని, ప్రతి నెల 22,వ తేదీన నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. కావున ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం తర్వాతే తాను ధరించిన నల్ల బ్యాడ్జిని తొలగిస్తానన్నారు. ఖాదీ బోర్డుకు సంబంధించిన కిసాన్ నగర్ పూడూరు భూముల్లో జరిగిన అవినీతి జరిగిందని దీనిపై పూర్తి విచారణ చేపట్టాలని కోరారు గత ఎమ్మెల్యే కాళేశ్వరం ప్రాజెక్టులో 100 కోట్ల కమిషన్ తీసుకున్నారన్నారు. మెట్పల్లి పట్టణంలో గల ఖాది బోర్డుకు సంబంధించిన భూముల్లో షట్టర్లు, పెట్రోల్ బంకులు ఉన్నాయని వాటి ద్వారా ఎంత ఆదాయం వస్తుంది అనేది ఇప్పటి వరకు ఎవరికీ తెలియదన్నారు. దానిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్ల పట్టణంలో 5000వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని మళ్లీ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఘన స్వాగతం

**కోరుట్ల జూన్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటి సారి కోరుట్ల కు వచ్చిన సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట



భాస్కర్ తో పాటు సంఘ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కొనసాగింపులో ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు . ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, సీనియర్ నాయకుడు పసుల కృష్ణ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మణ్, నాయకులు రాజనర్సయ్య, లక్ష్మీ నారాయణ, నరేష్, మురళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులంలో మొక్కలు నాటిన విద్యార్థులు

**కోరుట్ల జూన్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**
జగిత్యాల జిల్లా కోరుట్ల తెలంగాణ మైనారిటీ గురుకులంలో శనివారం పాఠశాల ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా విద్యార్థులు పాఠశాలలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ దాసరి రాజేందర్ విద్యార్థులతో మాట్లాడుతూ చెట్ల వలన కాలుష్య రహితంగా మారడం, వాటి ఆవశ్యకతను గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సాధారణ ప్రసవానికే మొగ్గు చూపాలి

### మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి

**కోరుట్ల జూన్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**
ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని, అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా మాత శిశు సంక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గర్భిణీ మహిళల కు సేవలు ఏవిధంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని



తెలిపారు. పిహెచ్ సిల వైద్యులు, ఆశవర్కర్, ఏఎన్ఎం, సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను, ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు. 102 సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకున్నారు. సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ సునీత రాణి, వైద్యురాలు విజయలక్ష్మి సూపర్వైసర్ ధనుంజయ్, ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్, ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు తప్పిన ప్రమాదం



**కోరుట్ల జూన్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**
రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పెను ప్రమాదం తప్పింది. జగిత్యాల జిల్లాలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రమాదం సంభవించింది. సంఘటనా వివరాల్లోకి వెళ్తే... జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించారు. తిరుగు ప్రయాణంలో మెట్ పల్లి మండలం మారుతి నగర్ శివార్లలో మంత్రి కాన్వాయికి ఎదురుగా వస్తున్న టోయింగ్ వెహికిల్ మంత్రి ప్రయాణిస్తున్న వాహనానికి తగలడంతో ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మంత్రి అడ్లూరి ప్రయాణిస్తున్న కారు ముందు టైర్ ఊడిపోయింది. దీంతో మంత్రి లక్ష్మణ్ కుమార్ కు క్షేమంగానే ఉన్నారని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత మరో వాహనంలో మంత్రి వెళ్లిపోయారు. ఘటనా స్థలానికి కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు, స్థానిక డీఎస్పీ అడ్లూరి రాములు చేరుకున్నారు.

## అంగన్ వాడిల సమస్యలపై మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం

**కోరుట్ల జూన్ 28 ప్రజాజ్యోతి ప్రతినిధి**



అంగన్ వాడి టీచర్లు, అయాలకు జారీ చేసిన జీవో ప్రకారం రిటైర్మెంట్ డబ్బులు చెల్లించాలని కోరుతూ తెలంగాణా అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సాయిశ్వరీ, మెట్ పెల్లి ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మిలు శనివారం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేసినప్పటికీ జీవో ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందడంలేదని మంత్రికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్ వాడి టీచర్లు, అయాలను ప్రభుత్వ టీచర్లుగా గుర్తించి, ఎన్నికల హామీ మేరకు 18 వేలు వేతనం అందజేయాలని కోరారు. టీచర్ల సర్వీస్ ప్రకారం సూపర్ వైజర్ లుగా పదోన్నతి కల్పించి, హెల్త్ కార్డులు, పిఎఫ్, గ్రాట్యుటీ వర్తింపజేయాలన్నారు. అంగన్ వాడిల సమస్యలు పరిష్కరించి, తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల, జూన్ 28,(ప్రజాజ్యోతి)**



హైదరాబాద్ లో గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు కాబడ్డ అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ (ఏటీసీ) ఐటిఐ కి అనుబంధంగా ఉన్న కేంద్రానికి అప్రోచ్ రోడ్డు బాగాలేదని ,డబల్ రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేయగ స్పందించిన మంత్రి సంబంధిత అధికారి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండి శశాంక్ ఐఏఎస్ తో సైతం మాట్లాడడం జరిగింది అని, అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించారని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**మల్యాల,జూన్ 28, ప్రజాజ్యోతి:**



మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను శనివారం అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పని వేగాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి త్వరలో ఇంటి నిర్మాణం పూర్తి చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. వీరి వెంట ఎమ్మార్వో వసంత, ఎంపీడీవో స్వాతి ,ఎం పి ఓ ప్రవీణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఉద్యమించాలి



**జగిత్యాల. జూన్ 28 ప్రజా జ్యోతి**
స్థానిక సంస్థలలో 42% శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఐకమత్యంగా కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. హైదరాబాద్ లో జరిగిన బీసీ సంఘాల ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది మంజుల రమేష్ ,బీసీసంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బందేల మల్లన్న బీసీ మహిళా నియోజక వర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, నర్సయ్య పాల్గొన్నారు